క్లుప్తంగా

గీతాంజలిలో ధ్యాన దినోత్సవం



కోవూరు : గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కాలేజీలో ప్రిన్సిపల్ కె.సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో ధ్యాన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ధ్యానం ప్రతిఒక్కరి జీవితంలో భాగం కావాలని తెలిపారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ డాక్టర్ ప్రసాద్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.మురళీకృష్ణ పాల్గొన్నారు.

బ్రహ్మదేవిలో రెవెన్యూ సదస్సు



అర్జీలు స్వీకరిస్తున్న డీటీ ప్రదీప్

ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవిలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, రీసర్వే డీటీ శ్రీనివాసులు, నాయకులు కొత్తపల్లి రమేష్, విష్ణువర్ధన్‌రావు స్థానికులు పాల్గొన్నారు. భూమి విస్తీర్ణంలో తేడాలు సరి చేయాలని కోరుతూ రైతులు అర్జీలిచ్చారు.

దుప్పట్ల పంపిణీ



కొడవలూరు : మండలంలోని యల్లాయపాళెం జెడ్పీ హైస్కూల్‌లో బండ్ల బంగారయ్య, కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులు, వృద్ధులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకుడు డాక్టర్ బండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి బంగారయ్య వర్ధంతి సందర్భంగా దుప్పట్లను అందజేశామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.మోహనరామలింగయ్య, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.తిరుమలయ్య, ట్రస్ట్ సభ్యులు మల్లికాదేవి, మోహన్‌చంద్ర, వార్డెన్ శివకుమార్, స్థానిక నాయకులు గరికపాటి రాజా, కట్టా ప్రభాకర్‌రెడ్డి, వంశీ, వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

రామానుజన్ ఆశయాలను అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి

కోవూరు : గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ ఆశయాలను ప్రతిఒక్కరూ అలవర్చుకుని ముందుకు సాగాలని కోవూరు వైకేఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి అన్నారు. ఈ మేరకు కళాశాలలో రామానుజన్ జయంతిని శనివారం నిర్వహించారు. ఆయన పరిశోధనల గురించి వివరించారు. ఈ సందర్భంగ నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు బాలకోటేశ్వరరావు, సువర్ణ పాల్గొన్నారు.

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పరిశీలన

కొడవలూరు : మండలంలోని టపాతోపు గ్రామంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ బ్రిజిత శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్(యుఐపీ) గురించి ఆరాతీశారు. ఇక్కడి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వేయాల్సిన టీకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో చిన్న పిల్లలున్న ఇళ్లకు ఆమె స్వయంగా వెళ్లి టీకాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయడం వల్ల క్షయ, ధనుర్వాతం లాంటి వ్యాధులకు దూరంగా ఉంటారన్నారు. ఆమె వెంట వైద్యాధికారులు జి.బాలచంద్రబాబు, డి.జనార్దన్, సీహెచ్‌ఓ టి.సోమశేఖర్, హెచ్‌ఎస్ వి.రామ్మోహన్, ఏఎన్‌ఎం సలోమి ఉన్నారు.

‘దౌర్జన్యం చేస్తున్నారు.. న్యాయం చేయండి’

బుచ్చిరెడ్డిపాళెం : పొలం విషయంలో సొంత పెదనాన్న దౌర్జన్యం చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని మండలంలోని చెల్లాయపాళెం గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి శ్రావణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. తన తండ్రి తమ్మిరెడ్డి శివప్రసాద్, పెదనాన్న తమ్మిరెడ్డి మల్లికార్జునకు పొలం ఉందన్నారు. అయితే గతంలో పొలానికి బాట కోసం తమ్మిరెడ్డి మల్లికార్జునతో రెండు సెంట్లు ఇచ్చి పుచ్చుకునేలా అగ్రిమెంట్ చేయించుకున్నామని తెలిపారు. అయితే ఇప్పుడు తన సొంత పెదనాన్న పొలంలోకి వెళ్లనివ్వకుండా బాటను ఆక్రమించేశారని వాపోయారు. దీనిపై ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందించి తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు.

జననేతా.. వర్థిల్లు వెయ్యేళ్లు..

• పండగలా జగన్ జన్మదిన వేడుకలు

పొదలకూరు: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక పంచాయతీ బస్టాండ్‌లో పండగలా నిర్వహించారు. మొగళ్లూరు, పులికల్లు, కల్యాణపురం యూత్, ఆర్‌వై పాళెం తదితర గ్రామాల్లో కేక్‌కట్ చేసి అభిమానాన్ని చాటుకున్నారు. బస్టాండ్ సెంటర్‌లో భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కోనం చినబ్రహ్మయ్య మాట్లాడుతూ పేదల సంక్షేమ రథసారథిగా జగన్ నిండునూరేళ్లుగా జీవించాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, వైస్ ఎంపీపీ అరుణ, నాయకులు ఎస్‌కే అంజాద్, ఎం.సతీష్‌కుమార్‌రెడ్డి, సోమా భాస్కర్, ఎంపీటీసీ సభ్యులు జీ.లక్ష్మీకల్యాణి, ఎస్‌కే షాకీరాబేగం జీ శ్రీనివాసులు, ఎం.బాలకృష్ణారెడ్డి, పులి వెంకటేశ్వర్లురెడ్డి, సర్పంచులు ఓబుల్‌రెడ్డి, నాయకులు ఎస్‌కే అంజాద్, జీ వేణుగోపాల్‌రెడ్డి, వాకాటి శివారెడ్డి, హేమంత్, ప్రసాద్, శంకరయ్య, వెంకటేశ్వర్లుగౌడ్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం

ముత్తుకూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన స్వర్ణయుగాన్ని తలపించిందని, మళ్లీ ఆయనే సీఎం అవుతారని ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పీటీసీ సభ్యుడు బందెల వెంకటరమణయ్య అన్నారు. ముత్తుకూరులోని పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎంపీటీసీ సభ్యులు యల్లంగారి వెంకటేశ్వర్లు, పెడకాల శివ, నాయకులు ఈదూరు రామప్రసాదరెడ్డి, ఈదూరు శ్రీనివాసులురెడ్డి, గండవరం సూరి, షేక్ మస్తాన్, తుమ్మతాటి రాజా, బడేబాయి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ టార్చ్ బేరర్

మనుబోలు: ఒక్కో తరంలో ఒక్కో నాయకుడు పాలనలో తనదైన ముద్ర వేస్తారని, సంక్షేమ సారథిగా ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టార్చ్ బేరర్ అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి కొనియాడారు. మనుబోలులో శనివారం ఆ పార్టీ నాయకులు వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తిరిగి వైఎస్ జగన్ సీఎం కావడం ఖాయమన్నారు. గోవిందరాజపురం ఆలయంలో గుంజి రమేష్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీందర్‌రెడ్డి, చల్లా నవకోటి, చలగల దయాకర్, ఆవుల తులసీరాం, భాస్కర్‌రెడ్డి, గిరి, హరనాథ్‌రెడ్డి, మహేంద్రవర్మ, కోటేశ్వరగౌడ్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుచ్చిలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

పొదలకూరు : మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అభిమానం రాష్ట్ర ఎల్లలు దాటింది. పొదలకూరు మండలానికి చెందిన విద్యార్థులు తమిళనాడు రాష్ట్రం తిరుచ్చిలోని ధనలక్ష్మి శ్రీనివాసన్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్నారు. జగన్‌పై వల్లమాలిన అభిమానంతో వారు కాలేజీ ప్రాంగణంలో కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వీరితో పాటు మండలంలోని విరువూరు, మొగళ్లూరు, నెల్లూరు, గూడూరు తదితర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు.



ప్రగతి చారిటబుల్ ట్రస్ట్‌లో మానసిక వికలాంగులకు అన్నదానం చేస్తున్న కాకాణి పూజితారెడ్డి

తోటపల్లిగూడూరులో..

తోటపల్లిగూడూరు: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండలంలో ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో టీపీగూడూరు సెంటర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, సందడి చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, నాయకులు ఇసనాక రమేష్‌రెడ్డి, టంగుటూరు పద్మనాభరెడ్డి, మన్నెం చిరంజీవులగౌడ్, చెరుకూరు శ్రీనివాసులనాయుడు, కాల్తిరెడ్డి సుబ్రహ్మణ్యం, ఎంబేటి శేషమ్మ, రాయపు శీనయ్య, ఎంబేటి సంధ్యారాణి, అన్నం హరిప్రసాద్, చింతా శ్రీనివాసులు, ఉడా కిశోర్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

ముంగళదొరువులో అన్నదానం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ముంగళదొరువులో శనివారం సాయంత్రం పార్టీ కార్యకర్తలు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా అభిమానులు బాణసంచా కాల్చి, భారీ కేక్‌ను కట్‌చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కోనేటి రాజు, పల్లికొండ మహేంద్ర, బండ్ల మల్లికార్జున కోనేటి లింగయ్య, మొగిలిగుంట వెంకటేశ్వర్లు, ఇరగరాజు మధన్, కోనేటి సుధీర్, మల్లికార్జున, సురేష్, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిలో...

తోటపల్లి పంచాయతీలో స్థానిక పార్టీ నాయకులు ఈదూరు రామాచార్యులు ఆధ్వర్యంలో శనివారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రాయపు నిశిద్‌బాబు, ధనుంజయ, కొండయ్య, ప్రవీణ్, మనోహర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే పేదలకు మేలు

వెంకటాచలం: వెంకటాచలంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి, చిన్నారులకు అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకటశేషయ్య మాట్లాడుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని కొనియాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పారు. ప్రజలు జీవితంతాం గుర్తించుకునేలా సంక్షేమ పథకలు అమలు చేసిన ఘనత రాష్ట్ర చరిత్రలో జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కసుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నాయుడు, జిల్లా నాయకుడు కొణిదెన విజయభాస్కర్‌నాయుడు, మంచు శ్రీనివాసులునాయుడు, అడపాల ఏడుకొండలు, వెలిబోయిన వెంకటేశ్వర్లు, తుపాకుల కిరణ్‌కుమార్, చీకుర్తి నరసయ్య, కడివేటి శివ తదితరులు పాల్గొన్నారు.

జననేత జగన్

ఇందుకూరుపేట : జననేత జగన్‌మోహన్‌రెడ్డి ఎల్లప్పుడు జనం గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. మండల పరిధిలో జగనన్న జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. రాముడుపాళెం, జగదేవిపేట తదితర గ్రామాల్లో జరిగిన వేడుకల్లో శ్రీనివాసులురెడ్డి పాల్గొని, కేక్ కట్ చేశారు.

– **విడవలూరు :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు పూండ్ల అచ్యుత్‌రెడ్డి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మండల కన్వీనర్ కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, నాయకులు అనపల్లి ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశీస్సులు జగనన్నకు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కొండూరు వెంకట సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఇనగంటి సురేంద్రరెడ్డి, తిరకాల జనార్దన్‌రెడ్డి, బుచ్చింగారి తిరుపతయ్య, బెల్లంకొండ శ్రీధర్, వివేక్‌రెడ్డి, సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీలు చింతాటి జగన్‌మోహన్, భానుప్రకాష్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వైఎస్ జగన్

కోవూరు : రాష్ట్రంలో పేద ప్రజల పక్షపాతిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని పార్టీ నేతలు కొనియాడారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు కోవూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిరంజన్‌బాబురెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, పార్టీ నేతలు రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, నరసింహులురెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, అనూప్‌రెడ్డి, ప్రసన్న లక్ష్మి, ప్రమీలమ్మ, చిరంజీవి,

ఆరునెలల్లోనే కూటమి పాలనపై వ్యతిరేకత

కొడవలూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే వ్యతిరేకతను మూటకట్టుకుందని, ప్రజలంతా జగనన్న సుపరిపాలన కోరుకొంటున్నారని డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. మండలంలోని నార్తురాజుపాళెం వీసీఆర్ అతిథి గృహంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుక శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికీ పెద్ద దిక్కుగా ఉండి సంక్షేమం ద్వారా ఆదుకున్నారని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.జ్యోతి, సర్పంచులు బి.సుప్రియ, ఎం.రంగారెడ్డి, వి.నవీన్, ఎం.రమేష్, ఎంపీటీసీలు కామేశ్వరి, పి.శ్రీనివాసులురెడ్డి, ఎన్.ప్రసాద్, నాయకులు ఎ.మోహనకృష్ణ, కొండా శ్రీనివాసులురెడ్డి, ఎన్.శ్రీధర్‌రెడ్డి, కె.సుమన్, నారపరెడ్డి, కె.మోహన్‌రావు, జనార్దన్‌రెడ్డి, ఒ.వెంకటేశ్వర్లురెడ్డి, కె.శివారెడ్డి, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

– **బుచ్చిరెడ్డిపాళెం :** పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అర్బన్, రూరల్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జున్‌రెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలన స్వర్ణయుగమని కొనియాడారు. కౌన్సిలర్లు షకీలా, అనంతమ్మ, ప్రమీలమ్మ, జయంతి, మల్లారెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు ఇర్షాద్, వై.ప్రసాద్, నాయకులు వెంకయ్య, పిడుగు మధు, వినోద్ పాల్గొన్నారు.

– స్థానిక జొన్నవాడ సెంటర్‌లో యువకులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.



యూనివర్సిటీ ప్రాంగణంలో కేక్ కట్ చేస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు



తోటపల్లిగూడూరు సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో..



ఇందుకూరుపేటలో..



విడవలూరు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



పొదలకూరు: కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కోవూరు : సాయిబాబా మందిరంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



కొడవలూరు : కేక్ కట్ చేస్తున్న చలపతిరావు



ముత్తుకూరు: పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మనుబోలు: కేట్ కట్ చేసి తినిపించుకుంటున్న నేతలు



బుచ్చిరెడ్డిపాళెం : కేక్ కట్ చేస్తున్న యువకులు



వెంకటాచలం: మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గణిత దిన వేడుకలు

పొదలకూరు: శ్రీనివాసరామానుజన్ 137వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక అమరావతి, విజేత, నాగార్జున పాఠశాలల్లో గణిత దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమరావతి పాఠశాలలో ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ల్యాబ్‌ను ఎంఈఓలు రేనుక, శోభాద్రి ప్రారంభించారు. విద్యార్థులు మ్యాథ్స్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. కరస్పాండెంట్ కే సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజేత స్కూల్లో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామాజన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. కరస్పాడెంట్ కామాక్షి పాల్గొన్నారు. నాగార్జున స్కూల్లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు గణిత దినోత్సవ ప్రాధాన్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సునీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అమరావతిలో ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓలు

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

• ఎరువుల దుకాణాల్లో ఏఓ తనిఖీ

మనుబోలు: ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా అధిక ధరలకు విక్రయిస్తే దుకాణ యజమానులపై చర్యలు తప్పవని ఏఓ షేక్ జహీర్ హెచ్చరించారు. మనుబోలు, బద్దెవోలు గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఆయన శనివారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. యూరియా రూ.267.50, డీఏపీ రూ.1,350, కాంప్లెక్స్ (20:20:0:13) ఎరువులు రూ.1,250 వంతున విక్రయించాలన్నారు. దుకాణాలతో పాటు ఆర్‌బీకేలు, సొసైటీల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.



ఎరువుల దుకాణంలో నిల్వలను పరిశీలిస్తున్న ఏఓ జహీర్

ఏకాగ్రతకు ధ్యానమే మార్గం

• విద్యార్థులకు ధ్యాన సాధనపై అవగాహన

మనుబోలు: ధ్యానంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, తద్వారా విద్యార్థులకు ఏకాగ్రత ఏర్పడుతుందని యోగా, మెడిటేషన్ ట్రైనర్ చెలికం కోటేశ్వరరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో మనుబోలు జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ధ్యాన సాధన తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రోజుకు కనీసం అరగంట ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యం మెరుగు పడడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రమశిక్షణ జీవన విధానానికి ధ్యానం మార్గం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివరాకేష్, హెచ్‌ఎంలు డేవిడ్, వసంతకుమారి, ఉపాధ్యాయులు వున్నారు.



ధ్యానం చేస్తున్న విద్యార్థులు


అంక్షలు పెడితే చర్యలు తప్పవు



గోదామును తనిఖీ చేస్తున్న అధికారులు

బుచ్చిరెడ్డిపాళెం : యూరియా కొనుగోలుపై డీలర్లు ఆంక్షలు పెడితే చర్యలు తప్పవని సహాయ వ్యవసాయ సంచాలకులు డి.సుజాత హెచ్చరించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఎరువుల సొసైటీలు, పలు ప్రైవేట్ దుకాణాలను ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలానికి 2,250 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందన్నారు. ఇప్పటికే 1,993 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేశామన్నారు. ఇంకా 257 మెట్రిక్ టన్నుల అవసరం ఉందన్నారు. దీనిపై జిల్లా అధికారులకు తెలియజేశామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏఓలు ఎం.సురేందర్‌రెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలు



కొడవలూరు : ఏపీ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో చెంచులక్ష్మి గిరిజన కళా మండలి ఆధ్వర్యంలో మండలంలోని యల్లాయపాళెం జెడ్పీ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన నృత్య, నాటక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చెంచులక్ష్మి నాటకంలో పర్యావరణం, ఆరోగ్యం, ప్రధాన మంత్రి పథకాలను వివరించారు. అంతరిస్తున్న నాటకాలకు పూర్వ వైభవం తెచ్చేలా బాలనాగమ్మ నాటక ప్రదర్శన సాగింది. కార్యక్రమంలో కళాకారులు యానాదయ్య, రాజా, వీరరాఘవయ్య, సుభాషిణి, చిన్నమ్మ, సుబ్బరత్నమ్మ, ఖాజాబొరాన్, ఎస్డీ అహ్మద్, శిరీష పాల్గొన్నారు.

స్కూల్ ప్రహరీ కూల్చివేత

• దశాబ్దన్నర కాలంగా కోర్టులో ఉన్న వ్యాజ్యం

పొదలకూరు : పట్టణంలోని డీఎన్నార్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ ప్రహరీ కొంత భాగాన్ని శనివారం కొందరు కూల్చి వేశారు. ప్రహరీ అవతల ఉన్న స్థలం తమదని చెప్పుకుంటున్న కొందరు అధికారాన్ని అడ్డం పెట్టుకుని న్యాయస్థానంలో వ్యాజ్యం నడుస్తున్నప్పటికీ వివాదాస్పదమైన ఈ గోడను కూల్చివేయడంతో పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పాఠశాల ముగిసిన తర్వాత సాయంత్రం గోడను జేసీబీ యంత్రంతో కూల్చి మట్టిని కూడా బయటకు తోలారు. ఈ ప్రాంతంలో స్థలంపై గత దశాబ్దన్నరం కాలంగా వివాదంలో ఉంది. రామనగర్ గేటు సెంటరు యువకులు కొందరు ప్రస్తుతం గోడ కూల్చిన ప్రాంతానికి పక్కనే చిన్నపాటి వినాయకుడి ఆలయాన్ని నిర్మించారు. అయితే ఆ స్థలం తనదని అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి చాలా కాలంగా చెబుతున్నాడు. అయితే పాఠశాల ప్రహరీకి సంబంధించి గతంలో ప్రధానోపాధ్యాయురాలు ఫైల్ తయారు చేయించారు. ఈ వివాదం న్యాయ స్థానంలో ఉందని స్థానికులు చెబుతున్నారు. అయితే అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా గోడలను కూల్చివేసినట్లు తెలుస్తోంది. ఈ విషయమై పాఠశాల హెచ్‌ఎం ఎం.ఫెర్సిస్ మాట్లాడుతూ గోడ కూల్చే విషయం నాకు చెప్పలేదు. ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకుని వెంటనే ఆపమని, సోమవారం పరిశీలిస్తామని చెప్పినా ఆపలేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదపరి చర్యలు తీసుకుంటాను.



పాఠశాల అవతలి వైపు జేసీబీతో గోడ తొలగిస్తున్న దృశ్యం

సమావేశాలకు అధికారులు హాజరు కావాలి

• వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి

పొదలకూరు : మండల సర్వసభ్య సమావేశాలకు అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని, లేదంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎంపీపీ కే సుబ్బరాయుడు అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఈ సమావేశాలు ఎందుకు పెడుతున్నామంటూ ప్రశ్నించారు. సమస్యలపై చర్చించడంతో పాటు, అభివృద్ధి పనుల పురోగతిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖాధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. అయితే అధికారులు హాజరు కాకుంటే ఎవరు సమాధానం చెబుతారని నిలదీశారు. ఎంపీడీఓ డీవీ నరసింహారావు మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున కార్యదర్శులు సర్పంచ్‌లతో కలిసి వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయించడంతో పాటు, పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. సమావేశానికి గైర్హాజర్ అయిన అధికారులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ సోమా అరుణ, పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి

ఎంపీటీసీ రాజీనామా ఆమోదం

విరువూరు ఎంపీటీసీ విజయకుమార్‌కు ప్రభుత్వ ఉద్యోగం రావడంతో ఆయన ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఎంపీడీఓ నరసింహారావు ఆమోదించారు.